

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 29 మార్చి 2024





## ముక్కినాడ గ్రామంలో వైస్సార్సీపీ కి భారీ షాక్



శతఘ్ని న్యూస్: రాజనగరం మండలం, ముక్కినాడ గ్రామంలో అధికార వైస్సార్సీపీ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలు, దుర్మార్గపు పాలనపై విసుగుచెంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి రాజానగరం నియోజకవర్గంలో జనసేన – తెలుగుదేశం – బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా క్షేమం కోసం పాటు పడే విధానం నచ్చి నేడు 15 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బత్తుల బలరామకృష్ణ. పార్టీలో చేరిన వారిలో అనదాసు శేషయ్య, అనాదాసు సాంబశివరావు, బి. శ్రీనివాస్, మహేష్, వెలుగు వినయ్, బి. శ్రీను, చాపల విజయకుమార్, శైలం వెంకటరమణ, వాకా శ్రీను, అనదాసు యుగంధర్, సోడసాని శ్రీను మరియు ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 29 మార్చి 2024




## బొమ్మిడి నాయకర్ సమక్షంలో చేరికలు



శతఘ్ని న్యూస్: నర్సాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలకు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు, బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం లిఖితపూడి మరియు సరిపల్లి గ్రామాలకు చెందిన ఎస్సీ సామాజికవర్గ సోదరులు మురాల జేమ్స్, కోయా ప్రభాకర్, ఇంజేటి ఏసురాజు, గడ్డం అబ్రహాం, కణితి సంజయ్ కుమార్, రజక ముసలయ్య, ఉంద్రు లక్ష్మణరావు, మురాల పెద్దిరాజు, మురాల నాగరాజు, ఇంజేటి నాగరాజు, రాపాక సుధీర్, పిల్లి పెద్దిరాజు, పాలపర్తి నాగరాజు, పాలపర్తి సాల్మన్, లక్కవరపు సురేష్, నామరూపు మార్క్, మురాల సతీష్, తాడి బుజ్జి బాబు, పాలపర్తి కాంతారావు, కోరుకొల్లు శ్రీను, నక్కా మందులియ్య, ఉప్పు శ్రీను, ఇంజేటి ఏసు, పెచ్చెట్టి కాశీ, రావూరి బలరాం, యడ్లపల్లి సరసింహస్వామి, పిల్లి సంతోష్ అలాగే సరిపల్లి గ్రామానికి చెందిన చొప్పల ఏసు బాబు, కొల్లేపర వినయ్, తెంటి డేవిడ్, వి జోసెఫ్ రాజు, సి మున్నా, యూ అజయ, టి.ఆకాష్, ఎస్ దామోదర్, టి.నరసింహస్వామి, టి.దివాకర్, వి.ఎల్లయ్య, టి.హర్ష, డి.బంగార్రాజు, అడపు ప్రసాద్, తాబుడి ప్రశాంత్, పిల్లి చంటి, పిల్లి వెంకటేష్, గోగుల నరసింహారావు, చేతం చినబాబు, పిల్లి గంగరాజు, పిల్లి రాహుల్, మందపాటి వెంకటేశ్వర్లు, కంపల రవి, చేతం రాజబాబు, కొండల రాజేష్, సెరా నరేష్, చేతం బాబు, పిల్లి రామారావు, పిల్లి యేసయ్య, పిల్లి రోహిత్, ఈతకోటి ఇజ్రాయెల్, పిల్లి వనమరాజు, మండి డేవిడ్, కనపల బాబీ, సెట్టం శ్రీనుబాబు, కనపాల ఏసుబాబు, చెట్టం రాఘవేంద్ర ఇలా దాదాపుగా 200 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, యడ్లపల్లి మహేష్, కొండ నాని, కుసుమ కిరణ్, కప్పల నిఖిల్, నల్లి నాగరాజు, బళ్ల హనుమంతు, ధర్మారావు, సుందర బాబు, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, మంచిగంట్ల ఏడుకొండలు, బాలాజీ, రాజశేఖర్, బాలబాలాజీ, కొణతం ఎలీషా, వర్ధనపు పండు, నరేష్, సుబ్రహ్మణ్యం మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## నరసాపురం పట్టణంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం, 28వ వార్డు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గుడి దగ్గర నుండి మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, గంటా కృష్ణ, బొమ్మిడి కృష్ణమూర్తి, తోట నాని, బెల్లంకొండ నాయుడు, కూనపరెడ్డి రామకృష్ణ, పోలిశెట్టి సాంబ, దేశినీడి గంగాధర్, పసుపులేటి అభి, గణేశ్న శ్రీరామ్, పోలిశెట్టి నళిని, ఒడుగు ఏసు, పులపర్తి రాంబాబు, భారతి సురేష్, పులి భుజంగరావు, అడ్డాల రమేష్, మంచే శ్రీను, మానేపల్లి సాయి, ఆచంట అభి, చిక్కాల ఆంజనేయులు, చిక్కాల వెంకటేష్, చెరుకువాడ శ్రీను, దొడ్డిపట్ల మణికంఠ, ఆచంట శ్రీను, జడ్డు నాగబాబు, గరగ రాజేంద్ర, వాదనపు వరప్రసాద్, దేవిరెడ్డి ధర్మారావు, పాకిల కిరణ్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో జనసేన-తెలుగుదేశం-బిజెపి ప్రచారం



శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి టౌన్ లో జనసేన–తెలుగుదేశం–బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన బేబీనాయన ఆధ్వర్యంలో జరిగిన 28 వార్డు పర్యటనలో బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త గిరడ అప్పలస్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన–తెలుగుదేశం–బిజెపి కూటమిని గెలిపించాలని కోరడం జరిగింది. బొబ్బిలి జనసేన నాయకులు పెద్దింటి మనోజ్ కుమార్ (బాబీ), లంక రమేష్ మరియు పైలా హరిప్రసాద్, జమ్ము గణేష్, పూతి గౌరిశంకర్, మనోజ్, లెంక శంకర్ రావు, రాము, సాయి బొబ్బిలి నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## కవిటి మండలంలో సూపర్ సిక్స్

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజకవర్గం: కవిటి మండలం జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి కూటమిలో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అశోక్ భార్య నీలోత్పల మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దాసరి రాజు కుసుంపురం జనసేన సర్పంచ్ అభ్యర్థి ఎ. సురేష్ కుమార్ జనసేన టీడీపీ బీజేపీ నాయకులు కుసుంపురం గ్రామ పంచాయతీలో సూపర్ 6 ప్రోగ్రాం కోసం గ్రామాలలో ప్రతీ గడపకు తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలనుండి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అందరికీ మరియు ప్రతీఒక్క జనసేన టీడీపీ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కుసుంపురం గ్రామ పంచాయతీ జనసేనపార్టీ తరపున ధన్యవాదములు తెలియజేసుకోవడం జరిగింది.



## ధర్మవరం ప్రజలకు క్షమాపణలు తెలియజేసిన చిలకం మధుసూదన రెడ్డి



శతఘ్ని న్యూస్: ధర్మవరం, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ సేవ్ ధర్మవరం కార్యక్రమంలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి భరోసా కల్పించి అవన్నీ నెరవేర్చలేకపోతున్నందుకు ధర్మవరం ప్రజలు క్షమించాలని కోరారు. అలాగే మిత్రపక్ష అభ్యర్థిగా బిజెపి సత్య కుమార్ యాదవ్ ను నియమించినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని కార్యాచరణతో ప్రజల ముందుకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకొని ఆ విషయాలన్నీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని అలాగే బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ కు తెలియజేస్తానని అదేవిధంగా ప్రజాభిప్రాయం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం అలాగే పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు మా నిర్ణయాన్ని తెలియజేస్తామని పేర్కొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 29 మార్చి 2024




## ఒకే తాటిపై అమలాపురం జనసేన



శతఘ్ని న్యూస్: అమలాపురం: రాబోయే ఎన్నికల్లో పొత్తులో భాగంగా అమలాపురం అసెంబ్లీ టికెట్ తెలుగుదేశానికి కేటాయించడంతో జనసేన పార్టీ క్యాడర్లో నైరాస్యం నెలకొంది. ఇటీవల పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజాబాబు వైసీపీ జిల్లా కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని కలవడంతో నియోజకవర్గ జనసేనలో మరింత నిరుత్సాహం ఏర్పడింది. ఈ తరుణంలో పార్టీలోని పెద్దలు గత నాలుగు రోజులుగా పార్టీలో ఉన్న రెండు వర్గాలను సమన్వయ పరచడానికి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఎవరు ఎన్ని వర్గాలుగా ఉన్నా అందరూ పని చేసింది పార్టీ కోసమే అని ఒకరిని ఒకరు అర్థం చేసుకుని ఇకపై కలిసి పనిచేయాలని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ ఇరు వర్గాలు గురువారం అమలాపురం నియోజకవర్గం వేమవరంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రానున్న కాలంలో అమలాపురంలో జనసేన పార్టీని ఎలా నడిపించుకోవాలి అనే దానితో పాటు, పొత్తులో భాగంగా మిత్ర పార్టీలైన తెలుగుదేశం, బిజెపిల వద్ద అమలాపురం జనసేన పార్టీ కార్యకర్తల భవిష్యత్తుకై అడగాల్సిన హామీలపై చర్చించారు. వెంటనే ఇక్కడి పరిస్థితులను పార్టీ అధిష్టానానికి తెలియచేసి, తదుపరి ఉమ్మడి అభ్యర్థి యొక్క బలోపేతంపైనా, ఉమ్మడి కార్యాచరణ పైనా మరోసారి సమావేశమై ముందుకు సాగుదామని ఈ సమావేశం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో పెద్దలు సలాది వెంకట రమణ, నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగ సతీష్, సీనియర్ నాయకులు కంచిపల్లి అబ్బులు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఇసుక పట్ల రఘు బాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, పడాల శ్రీదేవి నానాజీ, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, నల్లా అజయ్, మొయిల శివ, పోలిశెట్టి బాబులు, డి ఎస్ ఎన్ కుమార్, అడపా ప్రకాష్, హనుమాన్ బుజ్జి, బట్టు పండు, చేట్ల మంగతాయారు, తిక్కా సరస్వతి, కర్రి లక్ష్మి దుర్గ, షరీఫ్, కరీం, షఫీ ఉల్లా, మున్వర్, బాషా, జనసేన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, మెంబర్లు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికీ సూపర్ సిక్స్

శతఘ్ని న్యూస్: వేమూరు, వేమూరు మండలం, కుచెళ్లపాడు గ్రామంలో గురువారం జనసేన-తెలుగుదేశం ఆధ్వర్యంలో 1వ వార్డు మరియు 2వ వార్డులలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ, తులం రమేష్ బాబు, తాడికొండ సుదీర్, గాజుల తిరుమలరావు, కోటేశ్వరరావు, రవి, ఆంజనేయులు, వెంకట సుబ్బారావు, అప్పారావు, ధర్మేంద్ర, వెంకటేశ్వరావు, బిక్షలు, రాజారావు, మధు సుదనరావు, బ్రహ్మేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరావు, వినోద్, రాంబాబు, సురేష్, బూసే నాగరాజు జనసైనికులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాగళం ఆత్మీయ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చిన అళహరి సుధాకర్




శతఘ్ని న్యూస్: కావలి, నారా చంద్రబాబు నాయుడు పాల్గొనబోయే ప్రజాగళం, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. కావలి ఏ.ఎం బేకరీ, ఎన్.టి.ఆర్ స్టట్యూ వద్ద జనసేన-టిడిపి-బిజేపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి బలోపేతానికి జరిగే ఈ భారీ సభకు జనసేన పార్టీ తరుపున నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అత్యధిక సంఖ్యలో మధ్యాహ్నం కావలి జనసేన పార్టీ కార్యాలయానికి రావలసింది అని, అలానే పార్టీ ఆఫీస్ నుండి బయలుదేరి సభాస్థలి చేరుకుని, సభని జయప్రదం చెయ్యాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిది. కావున తప్పక హాజరు కావాల్సిందిగా జనసేన ఇంఛార్జి కావలి నియోజకవర్గ ఇంఛార్జి కోరడము జరిగింది.

## రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి పొత్తు: పెంటేల బాలాజీ



శతఘ్నిన్యూస్: చిలకలూరిపేట, రాష్ట్రప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పడిన కూటమి పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావును గెలిపించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ఉమ్మడి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కృషి చేస్తారని తెలిపారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కొనసాగలేదని, వైసీపీ పాలనలో ఇసుక, మట్టి, గ్రావెల్ దోపిడి పెరిగి సహజ వనరులను సైతం దోచుకున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు సత్వర న్యాయం కోసం, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసేవలో నిమగ్నమయ్యే వ్యక్తి ప్రత్తిపాటి పుల్లారావు ఉమ్మడి అభ్యర్థిగా ఉన్నారని, ఆయన విజయం కోసం కూటమిలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చిలకలూరిపేట అభివృద్ధి ప్రత్తిపాటి పుల్లారావుతోనే సాధ్యమౌతుందన్నారు. అప్రమత్తంగా వ్యవహించాలి. జనసేన-టీడీపీ-బీజేపీ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ సామాజిక మాధ్యమాలు వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెదేపా జనసేన పార్టీ మధ్య విభేదాలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్న తప్పుడు ప్రచారాలను పార్టీల అధిష్టానం దృష్టికి తీసుకురావాలని కోరారు. జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల ఉమ్మడి లక్ష్యం వైసీపీని గద్దె దించడమేనని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ అప్రమత్తంగా అడుగులు వేయాలని సూచించారు. యువతకు ఉపాధి, మహిళలకు రక్షణ, రైతుకు సాయం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే అంశాల మీద దృష్టి సారించే విధంగా రానున్న రోజుల్లో మంచి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికిన శ్రీరామ రామాంజనేయులు




శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గానికి విచ్చేసిన టీడీపీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు స్వాగతం పలకడం జరిగింది.

## సర్వేపల్లి జనసేన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన వెలగపూడి వరప్రసాద్



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, మాజీ తిరుపతి పార్లమెంటు ఎంపీ మరియు గూడూరు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించిన వెలగపూడి వరప్రసాద్ తిరుపతి పార్లమెంటు ఎంపీగా జనసేన-తెలుగుదేశం-బిజెపి బలపరిచిన అభ్యర్థిగా జరగబోయే ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుంది, అందులో భాగంగా గురువారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని స్వగృహానికి వెళ్ళి గౌరవప్రదంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సామాన్యులతో నేను, నాతో సామాన్యులు అనేటువంటి విధానం కలిగినటువంటి వ్యక్తి మంచి మనస్తత్వం కలిగినటువంటి వ్యక్తి వరప్రసాద్ గెలుపు కోసం సర్వేపల్లి నియోజకవర్గంలో కూడా మా వంతు మేము బలంగా పనిచేసే ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి మా వంతు మేము కృషి చేస్తామని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల మండల అధ్యక్షులతో త్వరలోనే ఎంపీ అభ్యర్థిని కలిసి ఐదు మండలాల్లో కూడా ఎంపీ అభ్యర్థిని కూడా గెలిపించుకునే దానికి కృషి చేసే విధంగా అడుగులు ముందుకు వేస్తాం. వెలగపూడి వరప్రసాద్ తో పాటు బిజెపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు సిపా రెడ్డి వంశిధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




శుక్రవారం, 29 మార్చి 2024



## ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డ జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: తిరుపతి, జనసేన–టిడిపి–బీజీపీ ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ గురువారం మీడియా సమావేశం నిర్వహించడంజరిగింది. టిడిపి నాయకులు కోదూరు బాలసుబ్రహ్మణ్యం ఇంటిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులను ఖండిస్తున్నామని. బాలసుబ్రహ్మణ్యం ఇంటిపై దాడులు వెనుక ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిల హస్తం ఉందని, కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలకు ఓటమి భయం పట్టుకుందని, కరుణాకర్ రెడ్డి ఓటమి భయం తో కూటమి నేతలను దాడులు పేరుతో బెదిరించలని చూస్తే ఎవరూ భయపడరు, టిడిపి యువ నాయకులు లోకేష్ కాన్వాయ్ లో పోలీసులు తనిఖీకి చేశారని, టిడిపి నేతల కాన్వాయ్, ఇళ్లపై దాడుల్లో ఒక్క రూపాయి అయినా సీజ్ చేశారా? రేణిగుంట గోడౌన్ లలో దొరికిన వైఎస్సార్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సామగ్రిని సీజ్ చేయడంలో అధికారుల తీరు దారుణం అని, పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు కొమ్ము కాస్తున్నారని, విధులు మరిచి ప్రవర్తించిన అధికారులు ఇప్పటికే కొంతమంది సస్పెండ్ అయ్యారని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కొంత మంది పోలీసుల తీరు మారలేదని, ఎమ్మెల్యే భూమనకు తొత్తులుగా వ్యవహరించే అధికార్లు ఇబ్బంది పడతారని, ప్రజలు తిరుపతిలోనే కాదు రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సాగనంపడానికి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

## నెల్లూరు ప్రజలు నారాయణని నమ్ముతున్నారు

శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన పార్టీ కృష్ణా పెన్నా రీజినల్ కో–ఆర్డినేటర్ గా ఎన్నికైన గుడ్లూరు నాగరత్నం యాదవ్ ని అభినందిస్తూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల కోడ్ కారణంగా ఆపిన 30 శాతం పూర్తి చేసిన పనులు పూర్తి చేయలేకపోయారని నారాయణ గారిని విమర్శించడం సరే కానీ ఆ 30% పనులు మీరు ఎందుకు పూర్తి చేయలేకపోయారో వివరించగలరు. మళ్లీ అధికారంలోకి వస్తే ఆ పనులు పూర్తి చేస్తామని చెప్పుకునే మీరు గడిచిన ఐదు సంవత్సరాలలో ఎందుకు పూర్తి చేయలేకపోయారో తెలుపగలరు. ఇకపోతే అప్పు గురించి వైఎస్ఆర్సిపి పార్టీయే చెప్పాలి. వైసీపీ నాయకులు తమ జేబులో నుంచి అభివృద్ధి చేసినట్లు రికార్డులు ఏమీ లేవు. పథకాల అమలు పేరుతో మీరు చేసిన అప్పుల గురించి అందరికీ తెలిసిందే. అభివృద్ధి సాధించి దానిమీద రెవిన్యూ జనరేట్ చేసి దాన్ని ఏ విధంగా తీర్చాలో లెక్క చూపించి నారాయణ గారు అప్పు తెచ్చారు. ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టి బటన్ నొక్కేందుకు ఉపయోగిస్తున్న నిధుల సమాచారం తెలిసిందే. మీరు ఎక్కడ ఎండ్ టూ ఎండ్ రోడ్ల వల్ల ప్రజలు ఎంత లబ్ధి పొందారో వారిని అడిగితే చెప్తారు. ఈ మధ్యకాలంలో హడావిడి చేస్తూ మీరు వేసిన రోడ్లు కనీసం డ్రైనేజీ ఆప్షన్లు గానీ కాలువలకు స్థలం గాని వదల్లేదు వాటితో పోల్చుకొని చూస్తే ఎంత మెరుగ్గా వారి రోడ్లు ఉన్నాయనేది తెలియజేయగలరు. అవగాహన లేని మీ కామెంట్లకు అర్థం లేదు చెట్లు చేమా అని సహజ సంపద గురించి మాట్లాడే అర్హత వైఎస్ఆర్సిపి నాయకులకు లేదు. సహజ వనరులను దోచుకు తింటున్న వారికి మాట్లాడే హక్కు లేదు. ఉపాధ్యాయునిగా మీరు చేసిన సేవలను గుర్తెరిగి ఉపాధ్యాయులు మిమ్మల్ని గెలిపించారు ఏమో కానీ అభివృద్ధి సాధించకుండా నాశనం చేస్తున్న వైసిపి నాయకులకు ఎమ్మెల్యేగా గెలిపించే పరిస్థితి నెల్లూరులో లేదు. ఈ నాలుగు సంవత్సరాలలో మీరు చేయని అభివృద్ధి వచ్చే ఐదు సంవత్సరాలలో చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎస్సార్సీపీ ప్రభుత్వంలో అనుభవం గల నాయకులు లేరు, రాష్ట్రం మొత్తం మీద జగన్మోహన్ రెడ్డి విచిత్ర ప్రవర్తనకు అందరూ పారిపోయి ఉన్నారు. నిజంగా మీరు అభివృద్ధి సాధించి ఉంటే సిట్టింగ్ ఎమ్మెల్యేలు పారిపోయే పరిస్థితి ఉండదు. నారాయణ గారు ఎంతో విజన్ ఉన్న నాయకుడు రాజధాని నిర్మాణ విషయంలో ఆయన చూపిన చొరవ మరువలేనిది. రాజధాని పనులు ఆపి అభివృద్ధిని ఆపేసిన వైసిపి నాయకులు నారాయణ గారిని ఎంత దూషిస్తే అంత మెజారిటీతో గెలవడం తథ్యం. నగరంలో ఎమ్మెల్యే కానీ ,ఎంపీ కానీ కాన్వాసింగ్ తిరుగుతుంటే ఎన్నడూ చూడని వైఎస్ఆర్సిపి నాయకులను రోడ్డును చూడాల్సి వస్తుందని ప్రజలు మొత్తుకుంటున్నారు. నెల్లూరు నగరానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధికి పదంలో ముందుకు దూసుకు వెళ్లేటట్లు చేసిన నారాయణ గురించి ఎవరు మాట్లాడే అర్హత లేదు. ఈరోజు మన రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి అరాచక పాలనను అంతమొందించడానికి, వైసీపీ ప్రభుత్వ రౌడీ రాజకీయ రూపుమాపేందుకు ఎంతో ఒత్తిడిని ఎదుర్కొని పొత్తుకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ నిర్ణయానుసారం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించేందుకు జనసేన నాయకులు జనసేన శ్రేణులు అంతా కూడా సిద్ధంగా ఉన్నారు. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కుదిర్చిన పొత్తుకి వైసిపి నాయకులు కుదేలు అవుతున్నారు. ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ వారి వింత ప్రవర్తనను వ్యక్త పరుస్తున్నారు. అభివృద్ధి అనేది మరిచిపోయి రెవిన్యూ జనరేట్ చేయడం గాలికి వదిలేసి, కేవలం బటన్ నొక్కడానికి పరిమితమైన వైసీపీ నాయకులని వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టవలసిందిగా పిలుపునిస్తున్నాము. గత పది సంవత్సరాలుగా అంటే పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీని వెన్నంటి ఉండి పార్టీకి సేవ చేసిన గుడ్లూరు నాగరత్నం గారు ఈరోజు కృష్ణ పెన్నా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గా నియామకం కావడం అభినందనీయం. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరఫున పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు చెప్పే విధంగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది. చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే అందరినీ కలుపుకుని, కలిసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలిపారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని బలపరిచిన అభ్యర్థులను సమిష్టి కృషితో గెలిపిస్తాం. జిల్లాలో జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీలోని వీర మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తాం. బాధ్యత ఉన్న నాలుగు జిల్లాల్లో జనసేన పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని. పొరపొచ్చాలు ఉంటే సర్దుకొని పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేసి ప్రజా ప్రభుత్వం నిర్మాణానికి అందరూ కలిసి నడుస్తామని తెలిపారు. జ్జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గత సంవత్సరం రోజులుగా కృష్ణ పెన్నా జిల్లాల కో–ఆర్డినేటర్ గా కొనసాగుతున్న కోలా విజయలక్ష్మితో పాటు గుడ్లూరి నాగరత్నం యాదవ్ ని కూడా కృష్ణా పెన్నా జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్ గా ఎంపిక చేసిన సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కృష్ణ పెన్నా జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ నాగరత్నం యాదవ్, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జనసేన సీనియర్ నాయకులు ఏటూరు రవి, వీర మహిళలు నిర్మల, రేణుక, కృష్ణవేణి, నందిని, ప్రసన్న, హసీనా, హేమచంద్ర యాదవ్, మౌనిష్, షాజహాన్, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ఎంపీ, ఎమ్ ఎల్ ఏ అభ్యర్థుల ప్రచారం

శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, నిమ్మకాయల కొత్తపల్లిలో గురువారం తెలుగుదేశం పార్టీ ఇంటింటా ప్రచారం జరిగింది. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న టిడిపి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి, అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనంద రావులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనుంపల్లి గ్రామంలో జనసేన–టిడిపి ప్రచారం

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం, జనసేన–టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా శెట్టూరు మండలంలోని అనుంపల్లి గ్రామంలో అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి జనసేన–టిడిపి ఉమ్మడిగా గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. శెట్టూరు మండల టిడిపి కన్వీనర్ టి.ఆర్. తిప్పేస్వామి మరియు శెట్టూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాంత్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరఫున శెట్టూరు మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, ముఖ్య నాయకులు మల్లేష్, రవి, కళ్యాణ్, గణేష్, నరేష్, కార్యకర్తలు, వీరమహిళలు, పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 29 మార్చి 2024





## పల్లె ప్రజల ఆరోగ్య ప్రదాతలు పీఎంపీలు: బొలిశెట్టి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పీఎంపీలు ఆత్మీయ సమావేశంలో బొలిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందేందుకు ఇబ్బంది పడే పేదలకు ఆరోగ్య ప్రదాతలు పీఎంపీలు అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ముదునూరుపాడు పీఎంపీలు అసోసియేషన్ భవనంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎంపీల సేవలను కొనియాడారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలందరికీ పిఎంపీలు వారికి తాను ఇప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. తనకు పిఎంపిలంతా మద్దతు ప్రకటించాలని, తాను మున్సిపల్ చైర్మన్ చేసినప్పుడు అందరికీ అందుబాటులో ఉన్న సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పి.ఎం.పి సంఘ నాయకులు తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగాదేవి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, అప్పారావుపేట గ్రామం నందు గంగాదేవి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతర మహోత్సవంలో జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.



## అభ్యర్థి లేకుండా జనసేనను గెలిపించిన ఘనత రావిపాడుది



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థి లేకుండా జనసేన పార్టీని గెలిపించిన ఘనత రావిపాడుకు దక్కుతుందని ఉమ్మడి నియోజకవర్గం ఇంచార్జ్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం రావిపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మందికి పైగా జనసేనలో చేరికల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గ్రామ ప్రజలు తనకు భారీ మెజార్టీ ఇచ్చారని ఈ గ్రామం రుణం తీర్చుకుంటానన్నారు. ముఖ్యమంత్రి జగన్ జైలుకు వెళ్లి కరడుగట్టిన నేరస్తుల్లో ఒకడిగా మారి రాష్ట్రాన్ని దోచుకునేందుకు అన్ని మార్గాలు అన్వేషిస్తున్నాడని, ఇప్పటికే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు అన్నారు. స్థానిక మంత్రి కూడా ఆయనకేమీ తీసిపోనంటూ రాజ్యమేలుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



